# సామ్రాజ్యంలో హస్త కళాకృతులు

## 1. హృదయం



కావలసిన వస్తువులు :

- కర్లీ రిబ్బన్, 50 సెం.మీ.
- కాగితపు హృదయం
- బైబిలు కంఠతతో కూడిన వాక్యము
- అంటు (గ్లూ)
- రంగులు

సూచనలు

1. హృదయపు ఆకారాన్ని మరియు జెండాను కట్ చేయండి. మీకు నచ్చిన రంగులతో వాటికి రంగులు వేయండి.
2. హృదయాన్ని తీసుకోని రెండు వైపులా రిబ్బన్ అంటించి ఒక వృత్తాకారము వచ్చేటట్లు చూసుకొండి. ఆ రిబ్బన్.కు మధ్యలో జెండా ముక్కను అతికించండి.

## 2. అగ్ని గుండము



కావలసిన వస్తువులు :

- కాగితపు అగ్ని గుండము
- కాగితపు మంటల ఆకృతులు
- రంగులు
- అంటు (గ్లు)

సూచనలు

1. అగ్ని గుండమును మరియు మంటల ఆకృతులను కత్తిరించండి. మంటల ఆకృతులతో అగ్ని గుండము యొక్క కేంద్ర భాగానికి రంగులు వేయండి మరియు ప్రజలకు కూడా రంగులు వేయండి (ప్రజలకు ఎటువంటి హాని కలిగియుండదని జ్ఞాపకముంచుకొనండి).
2. ధగ ధగ మండే మంటల్లాగా కనిపించడానికి మంటల ఆకృతులకు నారింజ, పసుపు, ఎరుపు రంగులను కొట్టండి.
3. మంటల ముక్కల కొన భాగాలను మడిచి, అగ్ని గుండమునకు వాటిని అంటించండి, తద్వారా అవి తెరచిన తలుపులా ఉంటాయి.

## 3. బబులోనీయుల టోపీ

కావలసిన వస్తువులు :



- కాగితపు నమూనా
- రంగులు * అంటూ
- రింగుల రిబ్బన్, 50 సి.మీ.

సూచనలు

1. టోపీ నమునాను కత్తిరించి దానికి రంగులు వేయండి.
2. ఈ కాగితం మూడు వెవ్వేరు ముక్కలుగా ఉన్నట్లు ఒకదాని మీద మరియొకటి వచ్చునట్లు చుక్కల వెంబడి మడవండి.
3. తలకు ఈ టోపిని కట్టుకోనునట్లు రింగుల రిబ్బన్ను రెండువైపుల కట్టండి.
4. చమ్కీలతో దానిని అలంకరించండి.

## 4. ఫోటో ఫ్రేమ్

కావలసిన వస్తువులు :



- ఫోమ్ లేక రంగుల కాగితం మీద ఫ్రేమ్ నమూనా
- 3 కాగితపు కిరీటాలు
- "నేను ధైర్యంగా ఉన్నాను" అనే అక్షరాలు
- ½ జ్యూస్ త్రాగే స్ట్రా
- రింగుల రిబ్బన్
- అంటూ లేక గ్లూ

సూచనలు

1. ఫ్రేమ్ నమునాను కత్తిరించి అదనపు ముక్కలను తీసేయండి.
2. దానిని అర్ధంగా మడచండి తర్వాత 3 వైపులా అంటించండి. 4వ వైపు ఫోటో పెట్టుటకు అంటించకుండ వదలండి మరియు స్ట్రా పెట్టుటకు పైన భాగంలో మడచి వదలండి.
3. ఫ్రేమ్లో పెట్టుటకు ఎస్తేరు చిత్రమును ప్రింట్ తీసుకోండి లేక పిల్లలు ఆమె చిత్రంను గియ్యనియండి.
4. కిరీటమును మరియు "నేను ధైర్యంగా ఉన్నాను" అనే అక్షరాలను అలంకరించండి.
5. పై భాగంలో మడచి వదలిన స్థలములో స్ట్రా పెట్టండి మరియు గోడకు తగిలించుటకు స్ట్రా రెండువైపుల రింగుల రిబ్బన్ కట్టండి.

# 5. సింహ ముఖముగల ముసుగు

కావలసిన వస్తువులు :



- ముసుగు కొరకు కాగితపు నమూనా
- ముఖము కొరకు పసుపు రంగు ఫోమ్ లేక కాగితం
- చెవులు, కనుబొమ్మలు మరియు ముక్కుకొరకు నారింజపండు రంగు ఫోమ్ లేక కాగితం
- నోరుకొరకు తెల్లని ఫోమ్ లేక కాగితం
- రింగుల రిబ్బన్, 50 సెం.మీ.
- రంగులు
- అంటూ

సూచనలు

1. ముసుగు నమునాను కత్తిరించి రంగులు నింపండి.
2. ఫోటోలో చూపించిన విధంగా పసుపు రంగు ఫోమ్ / కాగితాన్ని అంటించండి.
3. దానిపైన, నోరు మరియు ముక్కును అంటించండి. అదేవిధంగా ఫోటోలో చూపించినట్లు చెవులు మరియు కనుబొమ్మలను అంటించండి.
4. పిల్లలు ఈ ముసుగు ధరించుటకు వీలుగా రింగుల రిబ్బన్ను రంధ్రాలలో కట్టండి.